సర్టిఫికెట్ల ప్రదానం

మధురపూడి: రాజానగరం మండలం దివాన్ చెరువులో వినయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్ సోమవారంతో ముగిసింది. శిక్షణ పొందిన 50 మంది మహిళలకు సంస్థ అధినేత సుంకర వెంకటేశ్వరరావు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ సుంకర నాగేశ్వరరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

నేడు ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

అనపర్తి: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రామవరంలో నిర్వహించే ఏఎంసీ పాలకవర్గ అభినందన సభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఉదయం అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు అనపర్తి గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ నుంచి రామవరం వరకూ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రామవరానికి చెందిన వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి, గ్రామ ఉప సర్పంచి సబ్బెళ్ల కృష్ణారెడ్డికి, వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అనపర్తి నుంచి రామవరం వరకు దారి పొడవునా భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. రామవరంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగే అభినందన సభలో ఏఎంసీ నూతన పాలకవర్గాన్ని కార్యక్రమంలో పాల్గొనున్న పలువురు ప్రముఖుల చేతుల మీదగా సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో అనపర్తి సీఐ శ్రీనివాస్ సోమవారం రామవరంలోని జరిగే సభ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 6 వేల మంది పాల్గొంటారని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ రామవరం గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.


రామవరంలో ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులతో చర్చిస్తున్న సీఐ శ్రీనివాస్


ఏఎంసీ అభినందన సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

ఐదు గ్రామాల్లో నూరుశాతం పన్నుల వసూలు

పెదపూడి: మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి ఐదు గ్రామాల్లో నూరుశాతం పన్నులు వసూలు పూర్తి చేశారని ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి అన్నారు. రామేశ్వరం సచివాలయాన్ని ఆయన సోమవారం సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమారప్రియం, పుట్టకొండ, దోమాడ, పైన, రామేశ్వరం గ్రామాల్లో నూరుశాతం వసూలు పూర్తయిందన్నారు. మండలంలో మొత్తం రూ.1,36,47,458 వసూలు చేయాల్సి ఉండగా వాటిలో ఇప్పటి వరకు రూ.94,58,373 వసూలు (69 శాతం) అయ్యిందన్నారు. నూరుశాతం వసూలుకు కృషి చేసిన సర్పంచి కొటికలపూడి చినబాబు, సచివాలయం కార్యదర్శి అచ్చిరాజు, సిబ్బంది సూర్యలక్ష్మి తదితరులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.


రామేశ్వరంలో రికార్డులను పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ హరికృష్ణ సత్యరెడ్డి, చిత్రంలో సర్పంచ్ చినబాబు

ప్రారంభానికి పీహెచ్‌సీ సిద్ధం

- రూ.1.75 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధి
- నేడు భవనాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా రామవరంలో రూ.1.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ ఆసుపత్రిలో వైద్యుల గదులు, డ్రెస్సింగ్ రూం, ల్యాబొరేటరి, స్త్రీ, పురుషులకు వేరువేరుగా వార్డులు, వెయింటింగ్ హాల్ ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి జవసత్వాలు కల్పించేలా కృషి చేస్తున్న ప్రభుత్వం అన్ని హంగులతో, సౌకర్యాలతో ఆసుపత్రి భవన నిర్మాణాలు చేపడుతుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 31వ తేదీ మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతుల చేతుల మీదగా ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించనున్నారు.


ప్రారంభానికి సిద్ధమైన రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఒకటిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

పెదపూడి: మండలంలోని పుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవం ఫిబ్రవరి ఒకటిన ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి సీహెచ్‌వీ రమణమూర్తి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి.అనంతాచార్యులు తెలిపారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బధవారం అర్ధరాత్రి దాటాక నాలుగు గంటలకు స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించనున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన జరుగుతుంది. అలాగే అల్పాహారం , చిన్నారులకు పాలు, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు అందిస్తారు.


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

గైట్‌లో వర్క్‌షాపు

మధురపూడి: గైట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కాలేజీలోని ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీలో ఆధునిక పరిశోధనలు అనే అంశంపై వర్క్‌షాపు జరిగింది. ఫ్యాకల్టీ డిపార్ట్‌మెంట్ ఆన్‌లైన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గోవాకు చెందిన నిట్ ప్రొఫెసర్ డాక్టర్ దామోదరరెడ్డి మాట్లాడుతూ కృత్రిమ మేథస్సును పెంపొందించుకోవాలన్నారు. ఒంగోలు పేస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానమస్ ప్రొఫెసర్ డాక్టర్ దారా సురేష్, నోయిడా ఐఈటీ ప్రొఫెసర్ డాక్టర్ అంకిత్ ఐదు రోజులుగా 250 మంది విద్యార్థులకు ఆన్‌లైన్ విధానంలో వర్క్‌షాపు నిర్వహించారు.

బ్రిడ్జిల నిర్మాణానికి రూ.3.30 కోట్లు

బిక్కవోలు: కొంకుదురు, కొమరిపాలెం గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిన బ్రిడ్జిల నిర్మాణానికి రూ.3.30 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిలను తదుపరి టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లిగా నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ నిధుల విషయం సహకారం అందించిన స్పీకర్ ఓఎస్‌డీ పడాల సత్యనారాయణరెడ్డిని అభినందించారు.

నేటి నుంచి భజేనారాయణ స్వామి కల్యాణ మహోత్సవాలు

రంగంపేట: వడిశలేరు గ్రామంలోని శ్రీదేవి-భూదేవి సమేత భజేనారాయణస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. మంగళవారం సాయంత్రం ప్రత్యేక పూజలతో కల్యాణ కార్యక్రమాలు మొదలవనున్నాయి. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ముమ్మన రాంబాబురెడ్డి, ఆలయ చైర్మన్ మావిరెడ్డి వీర్రాజు కోరారు.

లారీ డ్రైవర్ నిర్లక్ష్యం



పందలపాకలో నెలకొరిగిన విద్యుత్ స్తంభం

బిక్కవోలు: పందలపాక కొత్త మసీదు వద్ద లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యుత్ శాఖకు రూ.40 వేలు నష్టం వచ్చింది. సోమవారం తొస్సిపూడి నుంచి పందలపాక కాలువ గట్టు మీదుగా వస్తున్న లారీకి కరెంట్ తీగలు తగిలాయి. వాటిని లారీ లాక్కొని వెళ్లిపోవడంతో రెండు కరెంట్ స్తంభాలు విరిగిపోయాయి. స్థానికులు లారీని నిలిపివేశారు. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వచ్చి అక్కడ జరిగిన నష్టాన్ని లారీ యాజమన్యానికి తెలియజేసి, వసూలు చేస్తామని తెలిపారు. దీనివల్ల సుమారు 5 గంటలకు వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఈ రోడ్డు ఇటీవల వేశారని, దీనిపై భారీ వాహనాలు రాకపోకలతో పాడైపోతుందని, వెంటనే నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- అమరావతిలో మంత్రులు, అధికారులకు వినతులు



అమరావతిలో శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం అమరావతిలో పలువురు మంత్రులు, ఆయా శాఖల ప్రధాన అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. బహుళ ఇండోర్ స్టేడియం సాధన కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ బైర్రెడ్డి సిద్ధార్థరెడ్డిని కలిశారు. ఇండోర్ స్టేడియం ప్రాధాన్యతను వివరించారు. దేవదాయశాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్‌ను కలసి టీటీడీ నిధులతో నియోజకవర్గంలో చేపట్టిన పలు దేవాలయాల అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. రూ.215 కోట్లతో గోదావరి జలాలను పైపులైన్ల ద్వారా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సరఫరా చేసే పథకం మంజూరు చేయాలని సంబంధిత శాఖ సీఈని కోరారు. సీతానగరం మండలంలో ఆస్పత్రిని 30 పడకల సీహెచ్‌సీగా ఆధునీకరించాలని వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ రామిరెడ్డి, వైద్యవిధాన పరిషత్ కమిషనర్ వినోద్‌ను కలిశారు. నియోజకవర్గంలో రైతులను ముంపుబారి నుంచి కాపాడే తొర్రిగెడ్డ పంపింగ్ స్కీమ్ టెండర్ల ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈ పథకానికి రూ.91 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ విషయంపై జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్‌చీఫ్ నారాయణ రెడ్డితో మాట్లాడారు. నియోజకవర్గంలో వివిధ సంస్థలకు రావాల్సిన సీనరేజ్ బకాయిలు త్వరగా మంజూరు చేయాలని గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డిని కోరారు.

చిరుధాన్యాలపై సదస్సు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

సీతానగరం: జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్.మాధవరావు ఆధ్వర్యంలో సోమవారం రాపాకలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎంఐపీ పీడీ రామ్మోహనరావు, డీడీఏ వ్యవసాయశాఖ వి.బోసుబాబు, కమిషనరేట్ అబ్జర్వర్ ఎం.వెంకటేశ్వర్లు, ఏడీఏలు డీఎస్ రెడ్డి, బీకే మల్లికార్జునరావు, రంగారావు తదితరులు రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. వివిధ రకాల రాయితీలను తెలియజేశారు. వ్యవసాయశాఖ కోరుకొండ ల్యాబ్ ఏవో రామతులసి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ చల్లమళ్ల వెంకటలక్ష్మి, ఏవోలు పి.రాజ రాజేశ్వరి, గౌరీదేవి పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన



గోకవరంలో ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

గోకవరం: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ కొమరం శ్రావని అధ్యక్షతన కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఈఓ వైఎస్ రాయుడు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అవగాహనతో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి రమేష్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వరసాల ప్రసాద్, చింతల అనిల్‌కుమార్, తుమ్మల శివాజీ, ఇనకోటి పెద్దులు, తుమ్మల చిన్నబ్బు తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ అవగాహన సదస్సు

బిక్కవోలు: స్థానిక పీహెచ్‌సీ వద్ద స్పర్శ్ లెప్రసీ అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం పీహెచ్‌సీ వద్ద ఆశలు, ఏఎన్ఎంల జరిగిన సమావేశంలో డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా నేటి నుంచి వచ్చే నెల 13 వరకూ లెప్రసీపై సర్వే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్పందనకు రెండు వినతులు

రంగంపేట: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రెండు వినతులు అందాయని తహసీల్దార్ వాకాడ అమ్మాజీ తెలిపారు. రామేశంపేటకు చెందిన బొట్టు శ్రీనివాసరావు తన భూమిని పెదపాటి సూర్యారావు ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నాడని, కోటపాడుకు చెందిన వ్యక్తి పట్టాదారు పాస్‌పుస్తకం ఇప్పించాలని అర్జీలు అందించారన్నారు.

మహాత్ముని జీవితం స్ఫూర్తిదాయకం

- స్మరించుకున్న వక్తలు
- రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో గాంధీ విగ్రహాలకు నివాళి



కోరుకొండలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు

మధురపూడి: జాతిపిత మహాత్మాగాంధీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని వక్తలు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సోమవారం పలుచోట్ల నివాళులర్పించారు. కోరుకొండ బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వర్తక సంఘం ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించారు. రాజానగరం మెయిన్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి వర్తక సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కోరుకొండ మండలం నర్సాపురం సచివాలయంలో సర్పంచ్ కడియాల పాపారావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సీతానగరం: స్థానిక కస్తూర్బాగాంధీ ఆశ్రమంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఎంపీడీఓ విజయభాస్కర్ మాట్లాడుతూ గాంధీజీని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామేశ్వరం సచివాలయంలో సర్పంచి కొటికలపూడి చినబాబు అధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

అనపర్తి: రామవరం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి సర్పంచి గొల్లు హేమతులసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకమండలి సభ్యులు టేకి శ్రీనివాస్, తేతల భూపారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మూగజీవులను సంరక్షించాలి

సీతానగరం: రాజమహేంద్రవరం డివిజన్ పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో మూగ జీవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూగ జీవుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు డీఏ డాక్టర్ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రభావతి, వీఏఎస్ డాక్టర్ ఏ.ఫణీంద్ర, వెటర్నరీ సర్జన్ డాక్టర్ జి.రాజశేఖర్ వివరించారు. ఎంఈవో కె.స్వామినాయక్, హెచ్ఎం పుష్పలత పాల్గొన్నారు.

గంజాయి కేసుల్లో ఏడుగురి అరెస్టు

రాజానగరం: స్థానిక పోలీసు స్టేషను పరిధిలోని రెండు వేర్వేరు గంజాయి కేసుల్లో ఏడుగురిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచామని సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. కొంతమూరులో కేశవస్వామి ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గంజాయితో ఉన్న మసగిరి దుర్గారావు, ఏడిద సువర్ణ రాజ్, యాదల చందులను అరెస్టు చేసి, వారి నుంచి ఒకటిన్నర కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నామన్నారు. చక్రద్వారబంధం సమీపంలో గణేష్ టౌన్‌షిప్‌లో గంజాయి అమ్ముతున్న దుళ్ల రాజ్‌కుమార్, విశ్వాసపు గణేష్, వాసంశెట్టి రుద్రదుశ్య మల్లేష్, షేక్ నాగూర్‌ను ఎస్సై జుబేర్ అరెస్టు చేసి, నిందితుల నుంచి 20.5 కిలోల గంజాయిని పట్టుకున్నారన్నారు.

ప్రశాంతంగా శివుని విగ్రహ ప్రతిష్ఠ



కోటపాడు కైలాస భూమిలో ఏర్పాటు చేసిన శివుని విగ్రహం

రంగంపేట: పోలీసుల బందోబస్తు, 144 సెక్షన్లతో పాటు పలు నాటకీయ పరిణామాల మధ్య ఎట్టకేలకు సోమవారం కోటపాడు కైలాస భూమిలో శివుని విగ్రహం ప్రతిష్ఠించారు. ఈ నెల 28న కోటపాడు హిందువుల కైలాస భూమిలో శివుని విగ్రహం ప్రతిష్ఠిస్తుండగా కోటపాడు గ్రామ ఎస్సీ కులస్తులు శివుని విగ్రహం తమ ఎస్సీపేటకు ఎదురుముఖంగా ఉందని ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయవద్దని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో విషయం పోలీసు, రెవెన్యూ అధికారుల వద్దకు చేరింది. శనివారం ఇరువురి పెద్దలతో మాట్లాడి ఈనెల 30 వరకు విగ్రహం ఏర్పాటు చేయకుండా నిలిపివేశారు. దీనిపై ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ పేపకాలయ రాంబాబు ఆధ్వర్యంలో ఇరువర్గాలతో చర్చలు నిర్వహించారు. దీంతో చర్చలు సఫలం కావడంతో సోమవారం శివుని విగ్రహం ఏర్పాటు చేసుకోవాడానికి పోలీసు, రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చారు. అయితే సోమవారం శివుని విగ్రహం ఏర్పాటు చేస్తుండగా ఎస్సీకాలనీ వాసులు కొందరు అడ్డగించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని బిక్కవోలు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అయితే గ్రామంలో ఫిబ్రవరి 3 వరకూ 144 సెక్షన్ అమలు ఉంటుందని తహసీల్దార్ అమ్మాజీ తెలిపారు.

షెల్టర్ నిర్మాణానికి రావిపాటి సంస్థ చొరవ



షెల్టర్ నిర్మాణానికి అనుమతి కోరుతూ సర్పంచ్ రాముకు పత్రాన్ని అందిస్తున్న శ్రీనివాసరావు

మధురపూడి: కోరుకొండ మండలం కాపవరం హిందూ శ్మశాన వాటికలో విశ్రాంతి షెల్టర్ నిర్మాణానికి రావిపాటి శ్రీనివాసరావు స్వచ్ఛంద సేవాసంస్థ ముందుకొచ్చింది. ఆ సంస్థ వ్యవస్థాపకుడు రావిపాటి శ్రీనివాసరావు తల్లి పుట్టిన గ్రామం కావడంతో ఆయన రూ. ఐదులక్షలతో ఈ షెల్టర్ నిర్మాణానికి సంసిద్ధమయ్యారు. ఈ మేరకు కాపవరం సర్పంచ్ జాజుల రాము, సచివాలయం అధికారులకు అనుమతిని కోరుతూ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్మశాన వాటిక, పరిసర ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. కాపవరం సర్పంచ్ జాజుల రాము, రావిపాటి సంస్థ కార్యదర్శి కోలా సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కొడవటి సూర్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కోటపాడు ఘటనలో పలువురిపై కేసు

రంగంపేట: కోటపాడు హిందువుల కైలాస భూమిలో శివుని విగ్రహం ప్రతిష్ఠించకుండా అడ్డుకుని, రెండు మతాల్లో మధ్య చిచ్చు రేపేందుకు ప్రయత్నించి వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. సోమవారం రాత్రి ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కోటపాడు శివారు రామకృష్ణాపురానికి చెందిన సరుగోలు నరేష్, సరుగోలు చంద్రశేఖరరావు, గొనిపాటి చిట్టిబాబు, గొనిపాటి ప్రసాద్, ఏలేటి వంశీధర్, కన్నాబత్తుల సాయి, ఐతి మురళీకృష్ణ, ఇంకా మరి కొంత మందిపై గ్రామ వీఆర్వో వాకపల్లి దొరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అనపర్తి: కుతుకులూరు జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జెడ్పీ నిధులతో ముద్రించిన జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లు హేమతులసి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్తి దొరయ్యరెడ్డి, పీఎంసీ చైర్మన్ కొవ్వూరి కొండారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, చిర్ల వీరవెంకట సత్యనారాయణరెడ్డి, పాఠశాల హెచ్ఎం సీహెచ్ ఆదినారాయణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు బావాజీపేటలో గడపగడపకూ..

గోకవరం: మండలంలోని బావాజీపేటలో మంగళవారం గడపగడపకూ మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వై ఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు సోమవారం తెలిపారు. మధ్యా హ్నం 2 గంటలకు ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

గోకవరం: మండలంలోని తంటికొండలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రధాన కుంభ కళావాహన, స్వస్తి నిర్వహించారు. అనంతరం పండిత సత్కారం, మహదాశీర్వచనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), ఈఓ ఆర్‌వీ చందన, దేవస్థానం కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



సత్తి రామారెడ్డి M.E., ఉమ్మడి తూ॥ గో॥ జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకులు, పాలమూరు		అంసూరి సూర్యనారాయణ (బుజ్జి) ఎంపిపి, అనపర్తి మండలం శ్రీమతి అంసూరి పద్మావతి ఎంపిటిసి పాలమూరు	వారా కుమారి సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి ఉపసర్పంచ్ తూ.గో.జిల్లా వైఎస్ఆర్‌సిపి ప్రధాన కార్యదర్శి, అనపర్తి	**సత్తి వెంకట రామారెడ్డి** వర్తక సంఘం అధ్యక్షులు, అనపర్తి	**పులగం బుల్లిరెడ్డి** వైస్ ఎంపిపి, కుతుకులూరు	వేమనరెడ్డి సంక్షేమ సేవా సంఘం కుతుకులూరు గౌ॥ అధ్యక్షులు: తాడి సత్తిరెడ్డి శ్రీ కుబేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నల్లమిల్లి సుబ్బారెడ్డి (NS) పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ పడాల వీర్రాఘవరెడ్డి అధ్యక్షులు: పులగం వీర వెంకట సత్యనారాయణరెడ్డి (ఎర్రోడు) ఉపాధ్యక్షులు: పడాల శ్రీనివాసరెడ్డి (రాజమండ్రి అబ్బు) జిల్లా సంయుక్త కార్యదర్శి: తమలంపూడి వీర వెంకట సత్యనారాయణరెడ్డి (వీర్రెడ్డి) రెడ్డి సంఘం వ్యవస్థాపకులు జిల్లా కార్యదర్శి: సత్తి వీర వెంకట సత్యనారాయణరెడ్డి (దొరబాబు) కోశాధికారి: తాడి రామకృష్ణారెడ్డి
నల్లమిల్లి కాంతమ్మ అమ్మిరెడ్డి సర్పంచ్, పెడపర్తి	నల్లమిల్లి సావిత్రి అబ్బన్నరెడ్డి సర్పంచ్ మరియు పాలకవర్గం వైఎస్ఆర్‌సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, దుప్పలపూడి	తేతల సుధాకర్‌రెడ్డి సర్పంచ్ కర్రి శ్రీనివాసరెడ్డి ఉపసర్పంచ్ పేరా రామచంద్రపురం	పడాల హరి సాయి కృష్ణారెడ్డి & బ్రదర్స్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కుతుకులూరు	శ్రీశ్రీశ్రీ వీరుళ్ళమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అనపర్తి	**NDR** వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగపు కార్యదర్శి, కుతుకులూరు	
కర్రి భామిరెడ్డి ఉపసర్పంచ్, పులుగుర్త	దాట్ల కిరణ్ రాజు సర్పంచ్ లక్ష్మీనరసాపురం, 96525 67989	నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి (రాజు) 39వ బూత్ కమిటీ సభ్యులు శ్రీమతి భాగ్యలక్ష్మి ఎంపిటిసి-1, రామవరం	గుడాల ధనలక్ష్మి వెంకట్రావు సర్పంచ్, పాలమూరు	మేడపాటి గంగిరెడ్డి మాజీ సర్పంచ్, పాలమూరు	సత్తి కనకారెడ్డి ఎంపిటిసి-1, పాలమూరు. 99631 82342	
కొవ్వూరి వెంకటరెడ్డి (స్టీల్ కొట్టు రెడ్డి) మాజీ ఎంపిటిసి, పాలమూరు 94946 87777	తాడి సుబ్బారెడ్డి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ పాలమూరు. 98661 28166	గుడాల మాచరరావు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు పాలమూరు	సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు) సొసైటీ డైరెక్టర్, పాలమూరు సెల్ : 98495 99856	తాడి శ్రీనివాసరెడ్డి S/o.లచ్చారెడ్డి పాలమూరు. 81869 11888	కొవ్వూరి శేషారెడ్డి S/o.సాంబశివారెడ్డి మూలవీధి, పాలమూరు	
ద్వారంపూడి గంగిరెడ్డి ద్వారంపూడి సోమిరెడ్డి S/o.వెంకటరెడ్డి, పాలమూరు	ద్వారంపూడి మంగిరెడ్డి (DMR) S/o.వెంకటరామారెడ్డి, పాలమూరు. 98491 36344	డా॥ సత్తి శ్రీనివాసరెడ్డి M.D., D.M. కార్డియాలజిస్ట్ గ్లోబల్ హాస్పిటల్, ఎల్.బి.నగర్, హైదరాబాద్. సెల్ : 98496 99179 సత్తి మధుసూధనరెడ్డి M.Com., M.C.A. S/o. చినగంగిరెడ్డి, పాలమూరు. 94408 92789	నల్లమిల్లి వెంకటరెడ్డి (బుజ్జి) శ్రీమతి వరలక్ష్మి 5వ వార్డు మెంబరు రామవరం. 98480 52337	నల్లమిల్లి ఆదినారాయణరెడ్డి (పెద బాపూజీ) వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు రామవరం. సెల్ : 99851 83933	గుడిమెట్ల శ్రీనివాసరెడ్డి (రాజీ గారి శ్రీను) తారక రామకృష్ణారెడ్డి రామవరం	నల్లమిల్లి జనార్ధనరెడ్డి (చంటిరెడ్డి) రామచంద్రపురం టౌన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు
నల్లమిల్లి చిన్నారెడ్డి రామవరం. 91773 06666, 94915 81333	కోనాల హరినాధ్‌రెడ్డి (హరిబాబు) కర్రి తేజపవన్‌మణికంఠరెడ్డి రామవరం	గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి (అన్నిబాబు) గుడిమెట్ల సురేష్‌రెడ్డి రామవరం	కోనాల రామకృష్ణారెడ్డి రాజమండ్రి	నల్లమిల్లి వెంకటరెడ్డి శ్రీ శివసాయినాధ్‌రెడ్డి అవినాష్ సప్లయి కంపెనీ, రామవరం	G.మురళీకృష్ణారెడ్డి జి.మామిడాడ	సత్తి శంకరరెడ్డి వైఎస్ఆర్‌సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, రామచంద్రపురం
కొవ్వూరి వీర్రాఘవరెడ్డి గుడిమెట్ల వెంకటరెడ్డి (G.V.) PHC చైర్మన్, రామవరం	తాడేలు వెంకన్న వైఎస్ఆర్‌సిపి నాయకులు, రామవరం	నల్లమిల్లి సూర్రెడ్డి రామవరం గ్రామ సచివాలయ కన్వీనర్ రామవరం సెల్:92900 24777	సత్తి వెంకటేశ్వరరెడ్డి S/o. సత్తి సూర్యబ్రహ్మానందరెడ్డి డైరెక్టరు : SRMT Ltd., KKD కుతుకులూరు. 94415 45144	షణ్ముఖ నాగ వీర రాఘవ చిట్టి ఆనందరాజు S/o.అబ్బాయిరాజు డైరెక్టరు : రాష్ట్ర బట్టరాజు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనపర్తి. సెల్ : 99491 79666	అంసూరి నాగమల్లేశ్వరరావు S/o.వెంకటరమణ చిన్న పాలమూరు	పడాల శ్రీనివాసరెడ్డి చైర్మన్: అనపర్తి మండల వ్యవసాయ సలహా మండలి కొవ్వూరి సత్యనారాయణరెడ్డి (పెద్దోడు) వైఎస్ఆర్‌సిపి గ్రామ శాఖ అధ్యక్షులు, కుతుకులూరు
కొవ్వూరి సర్రెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు, మహేంద్రవాడ	మల్లిడి సూర్యనారాయణరెడ్డి (జెమి) మల్లిడి సాంబశివారెడ్డి (శివ) రామవరం	గొలుగూరి వెంకటరమణారెడ్డి పిఏసిఎస్ త్రిసభ్య కమిటీసభ్యులు కనక సుందరరెడ్డి, వెంకటరెడ్డి రామవరం	సత్తి రామకృష్ణారెడ్డి సత్తి శివానందరెడ్డి రామవరం	పడాల దుర్గారెడ్డి (R.K. ఫ్రెండ్స్ సర్కిల్) కుతుకులూరు	కర్రి గోపాలరెడ్డి కర్రి వెంకట రెడ్డి శ్రీ చరణ్ గోపాలరెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు, రామవరం	లక్ష్మీగణపతి ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ సోమేశ్వరం కోనాల వీర్రెడ్డి, పడాల గోపాలరెడ్డి తమలంపూడి దుర్గారెడ్డి మాచవరం
సబ్బెళ్ళ వీర్రెడ్డి S/o.కన్నారెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు, రామవరం	పులగం వెంకటరెడ్డి పులగం అమ్మిరెడ్డి దేవస్థానం మాజీ చైర్మన్, రామవరం	చింతా సునీల్‌రెడ్డి అనపర్తి నియోజకవర్గ ఐ.టి.విభాగపు అధ్యక్షులు రామవరం. సెల్ : 96189 49999	మేడపాటి శ్రీనివాసరెడ్డి వైఎస్ఆర్‌సిపి గ్రామ శాఖ అధ్యక్షులు రామవరం. సెల్ : 95150 11669	నల్లమిల్లి సంధ్యా వెంకటరెడ్డి 1వ వార్డు మెంబర్, రామవరం	కొవ్వూరి ఆదిరెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు, మహేంద్రవాడ. సెల్ : 99638 98222	కర్రి వీర్రెడ్డి ఎంపిటిసి, జి.మామిడాడ సెల్ : 98492 58202
కర్రి త్రినాధరెడ్డి జి.మామిడాడ సెల్ : 99891 79239	మేడపాటి గంగిరెడ్డి జి.మామిడాడ సెల్ : 90596 21111	నల్లమిల్లి కృష్ణారెడ్డి జడ్‌పి హైస్కూల్, కో-ఆప్షన్ మెంబర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు, రామవరం. సెల్ : 99086 68536	ద్వారంపూడి వెంకటరెడ్డి ద్వారంపూడి గోవిందరెడ్డి రామవరం	కోనాల సాహెబ్‌రెడ్డి విశాఖపట్నం	మల్లిడి ధనరెడ్డి S/o.సూర్రెడ్డి, రామవరం	సబ్బెళ్ళ అమ్మిరెడ్డి సబ్బెళ్ళ భవానీచంద్రశేఖర్‌రెడ్డి రామవరం
గొలుగూరి సూర్రెడ్డి గొలుగూరి దుర్గారెడ్డి రామవరం	అదాడి చినసత్యనారాయణ ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ రామవరం	సత్తి గనిరెడ్డి, సత్తి దొరారెడ్డి రామవరం	కర్రి వెంకట రాధాకృష్ణారెడ్డి రామవరం	కోనాల అప్పారెడ్డి రిటైర్డ్ పంచాయితీ సెక్రటరీ రామవరం	కొవ్వూరి సూర్రెడ్డి & గంగిరెడ్డి బ్రదర్స్ రామవరం	నల్లమిల్లి అచ్చిరెడ్డి S/o. తులా వీర్రెడ్డి రామవరం
కర్రి సూర్యనారాయణరెడ్డి సాయితేజ విద్యాసంస్థ - రామవరం	కర్రి శ్రీనివాసరెడ్డి (దుర్గారెడ్డి గారి మేనల్లుడు) రామవరం	సబ్బెళ్ళ నాగిరెడ్డి రామవరం	సత్తి గంగయ్యమ్మ అమ్మిరెడ్డి పంచాయితీ 2వార్డు సభ్యురాలు, రామవరం	నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి S/o. బాపిరెడ్డి రామవరం	సగరపు దావీదు వైఎస్ఆర్‌సిపి నాయకులు రామవరం	సత్తి సత్యనారాయణరెడ్డి (గాంధీరెడ్డి) రామవరం
అదాడి అప్పారావు మంత్రి అప్పారావు రామవరం	కర్రి వెంకటరెడ్డి (శ్రీను) రామవరం. సెల్ : 90101 43626	కాపవరపు ఆదినారాయణ రామవరం కాలనీ	కోనాల వెంకటరెడ్డి రామవరం. 98663 64209	శ్రీ వైజయంతి ఏజెన్సీస్ సత్తి వెంకటరెడ్డి (అబ్బు) అనపర్తి. 99633 72999	నల్లమిల్లి త్రినాధరెడ్డి(బదర్స్) (తొస్సిపూడి బాబి) 96786 69999	కనకదుర్గా ట్రేడర్స్-మండపేట ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి శివారెడ్డి 98496 35709
శ్రీవెంకటేశ్వరా సాయిల్ కం డిపో నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, ఎస్.వి.కృష్ణారెడ్డి (చంటిబాబు) మాచవరం	మేడపాటి సురేష్‌రెడ్డి (బుజ్జి) వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, మాచవరం	మేడపాటి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాజీ ఎమ్.పి.టి.సి, మాచవరం-1	హోలు మణికంఠ రామవరం కాలనీ	వెలగల సత్తిరెడ్డి రామవరం కాలనీ	కొల్లు ప్రసాదరావు రిటైర్డ్ వ్యవసాయ విస్తరణాధికారి త్రిపుల్ అవార్డు గ్రహీత, బలభద్రపురం	సత్తి వీరరాఘవరెడ్డి ది అనపర్తి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిఏసిఎస్ మాజీ చైర్మన్, పాలమూరు
కొవ్వూరి త్రినాధరెడ్డి ఎ.పి. స్టేట్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం, రామచంద్రపురం	G.M.S.ప్రసాద్ రామవరం. 99490 59932	నల్లమిల్లి రవీంద్రరెడ్డి (రవి) రామవరం	యక్కల మల్లేశ్వరరావు రాజమండ్రి	సత్తి హరిప్రసాద్‌రెడ్డి పిఏసిఎస్ చైర్‌పర్సన్, పందలపాక వైఎస్ఆర్‌సిపి గ్రామ శాఖ అధ్యక్షులు, 98668 49136	కర్రి సురేంద్రరెడ్డి రామవరం వైఎస్ఆర్‌సిపి యూత్ కన్వీనర్	పులగం చిన్నారెడ్డి అనపర్తి. 98493 66888
చింతా బుల్లెమ్మాయి వెంకటరెడ్డి 6వ వార్డు మెంబరు, రామవరం	శ్రీ విజయలక్ష్మి ఏజెన్సీస్ మొక్కజొన్న వ్యాపారం ఎన్.రామచంద్రారెడ్డి, అనపర్తి	పడాల రామారెడ్డి (రాయుడు) మాచవరం. 9959144152	మల్లిడి మురళీభాస్కరరెడ్డి రామవరం. 8297358999		మల్లిడి వీర్రాఘవరెడ్డి (చంటి బ్రదర్స్) బలభద్రపురం	K.V.S.H.Ch.రెడ్డి (శ్రీను) శ్రీ భవాని ఆటో ఎంపోరియం పాలు, పెరుగు, డ్రై ఫ్రూట్స్ - అనపర్తి